


# నవభూమి

## జిల్లా అనుబంధం

12 సెప్టెంబర్,2024 గురువారం పేజీలు:11

www.epaper.navabhoomi.in



# నష్టపరిహారం ఇస్తాం

- నష్టం వాటిల్లిన పంటలకు, ఇండ్లకు నష్ట పరిహారం
- అధికారులు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు అందజేయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**(తుమ్మలపల్లి ప్రసాద్ - నవభూమి బ్యూరో చీఫ్) సెప్టెంబర్ 11:** అకాల వర్షాల వలన నష్టం వాటిల్లిన పంటలకు, ఇండ్లకు నష్ట పరిహారం అందించడానికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన జిల్లా కలెక్టర్ కు అందజేయాలని వ్యవసాయ, జౌళి శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదల వలన నష్టపోయిన వివిధ రకాల ప్రజల అంశాల గురించి శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాడైపోయిన భవనాలు ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీర్ల చేత తనిఖీ చేయించి వాటిని కూలగొట్టాలని, అలాగే పంటలు మునిగితే సైంటిస్టుల చేత రైతులకు సలహాలు సూచనలు అందించి భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన పంటలు వేసుకునేలా చూడాలని, పశువులు కోళ్లు మేకలు, గొర్రెలు నష్టం జరిగితే వెంటనే వివరాలు పంపిస్తే వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. భద్రాచలం డివిజన్లో రోడ్లు ఎక్కడైనా డ్యామేజ్ అయితే టెంపరరీగా రోడ్లు వేయాలని, మొన్నటి వరదలకు 14 గ్రామాలలో రోడ్లు డ్యామేజ్ అయినందున ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్కు పంపించాలని, అన్ని మండలాల్లోని కల్వర్టులు బ్రిడ్జిలు ఫోటోగ్రఫీ చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వరదలు రాకముందే ముందస్తు సమాచారము ఇంద్రావతి ప్రాణహిత పేరూరు ద్వారా రిపోర్టు తెలుసుకొని వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టాలని అన్నారు. కొత్తగా నిర్మించిన కరకట్ట పూర్తికాగానే పై భాగంలో గాని కింది భాగంలో గాని ఎక్కడ ఇండ్ల నిర్మాణం చేపట్టకూడదని అన్నారు. వరదల సమయంలో గుండాల మండలం నుండి వాజేడు భద్రాచలం వరకు ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని తప్పనిసరిగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వరద ముంపు ప్రాంతాల్లోనే కాక అన్ని పీహెచ్సీలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని గర్భిణీ స్త్రీలను



ముందుగానే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి చికిత్సలు చేయించాలని, సరిపడా మందులు ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సివిల్ సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ స్టాకు సిద్ధంగా ఉంచాలని అందరికీ రేషన్ సరఫరా కావాలని, డీలర్లు ఎవరైనా తప్పు చేస్తే వారిని తొలగించి మహిళా గ్రూపులకు ఆ బాధ్యత అప్పగించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీసు రెవెన్యూ ఐటీడీఏ మరియు ఇతర శాఖల అధికారులు దుమ్ముగూడెం చర్ల మండలాల్లోని 16 గ్రామాలకు వరద ముంపు అధికంగా ఉన్నందున పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని పాఠశాలల పట్ల ఐటీడీఏ పీవో ప్రత్యేక బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీఓ దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టరల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** దక్షిణ భారతదేశంలోనె పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంకు వచ్చే భక్తులకు గోదావరి వరదల వలన ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నామని, అటువంటి భద్రాచలంను పరిశుభ్రముగా ఉంచవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు సబ్ కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరములో వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతమ్మ నడయాడి రాముడు కొలువై ఉన్న దేవస్థానమును మరియు దేవస్థానం భూములను సర్వే చేసి ప్రతిపాదనలు పూర్తిచేసి పది కాలాలపాటు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. వచ్చే భక్తులకు దుర్గంధం వెదజల్లకుండా దేవస్థానం పరిసరాలతో పాటు భద్రాచలం వీధులలో చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా డంపింగ్ యార్డ్ లలో వేయాలని డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈవో కు సూచించారు. పునరావాస కేంద్రాల్లో కూడా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని అన్నారు. భద్రాచలానికి రాబోయే రోజులలో సర్వ సుందరంగా తీర్చిదిద్ది కీర్తి ప్రతిష్టలు వచ్చేలా చూడాలని అన్నారు. గోదావరి వరదలు రాకముందే మే జూన్ నెలలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా స్లూయిస్ పాయింట్ దగ్గర శాశ్వత నిర్మాణం చేపట్టి భద్రాచలం పట్టణములో నీరు నిలువ లేకుండా నిలువరించాలని, భద్రాచలం పట్టణం నుండి మొదలుకొని గుండాల వాజేడు వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సౌకర్యాలు కల్పించి ఎక్కడ వరదలవలన ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గము ఏర్పాటు చేయాలని గోదావరి కి వచ్చే భక్తులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లీవ్స్ పాయింట్ నుంచి ఏర్పాటు చేసిన పైపులు కింది నుంచి వేసి శాశ్వతంగా అమర్చాలని అన్నారు.

# నాకు న్యాయం కావాలి

- ఎస్సై శ్రీనివాస్ భార్య

**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వరావుపేటలో మృతి చెందిన ఎస్సై శ్రీనివాస్ శ్రీరాములు భార్య బుధవారం వరంగల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మా సారు కులం వేధింపులతో మృతి చెందారు. నా భర్త మృతి చెంది రెండు నెలలు కావొస్తుంది. ఎలా చనిపోయారు, ఎవరివల్ల చనిపోయారు, ఎందుకు చనిపోయారు, అనేది స్పష్టంగా తెలిపినా కూడా నేటివరకు ప్రభుత్వం గానీ, డిపార్ట్మెంట్ గాని, పట్టించుకోకుండా, అరెస్టు చేయకుండా, ఎంక్వయిరీల పేరుతో కాలం గడుపుతున్నారని అన్నారు. వాళ్లని అరెస్టు చెయ్యాలని ప్రభుత్వాన్ని, డిపార్ట్మెంట్ ని కోరుతున్నామని, కులం పేరుతో దూషించిన గాని



మరణం వాంగ్మూలాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదు.. కులం పేరుతో దూషించిన కూడా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో నాకు అర్థం కావడం లేదు. కేసును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. నాకు న్యాయం కావాలని ఎస్సై శ్రీనివాస్ శ్రీరాములు భార్య అన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన పంటల పరిశీలన

**కూసుమంచి-నవభూమి:** ఇటీవల వరదలతో ఖమ్మం జిల్లాలో నష్టపోయిన పం టలను కేంద్ర బృందం అధికారులు బుధవారం పరిశీలించారు. కూసుమంచి మండలంలోని భగత్ వీడు, జిజ్జాలరావుపేట, పాలేరు రెవెన్యూ పరిధిలోని పలు భూముల్లో పాలేరు ఏటి వరదతో మీటవేసిన ఇసుక పొలాలను, కోతకు గురైన పొలాలను అధికారులు పరిశీలించారు.రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. జిల్లాలో జరిగిన నష్టాన్ని కలెక్టర్ వారికి వివరించారు.



## టిపిసిసి చీఫ్‌ని కలిసిన ఏడవల్లి



**పాల్వంచ సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షులు గా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏడవల్లి కృష్ణ బుధవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్బంగా ఏడవల్లి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సారద్యం లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధిని సాధిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాలగాని జగన్నాథం దశదినకర్మలకు హాజరైన, మండల బిఆర్‌యస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ నివాసి బాలగాని జగన్నాథం, ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు వారి దశదినకర్మలకు కు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన అశ్వాపురం మండల బి ఆర్ యస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మగ్రి మల్లారెడ్డి, మాజీఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జలే రామకృష్ణ రెడ్డి, ఈదరా సత్యనారాయణ, మేడవరపు సుదీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యానులో కబేళ్లకి తరలిస్తున్న గోవులను అడ్డుకున్న బీజేపి నాయకులు, కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు



**పాల్వంచ సెప్టెంబర్ 11నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధి లోని మంచికంటి నగర్ లో ఉన్న ఓ గోశాల నుండి అక్రమంగా గోవులను తరలిస్తున్న మినీ వ్యానుని పాల్వంచ బిజెపి నాయకులు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భుక్య రవి నాయక్, ఓబిసి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శివా నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, వంశీ ప్రతాప్ కలిసి అడ్డుకున్నారు. మినీ వ్యానులో దాదాపు పది గోవులను విచక్షణారహితంగా వాటిని కాళ్ల నుండి మెడకి, మెడ నుండి కాళ్ళకి బంధాలు వేసి, అతి భయంకరంగా, క్రూరంగా బంధించి వాటిని తరలిస్తున్నారని, వీటిని ఎక్కడికి తీసుకుని వెళుతున్నావు అని వ్యాన్ డ్రైవర్ని అడిగితే కబేళ్లకి తీసుకుని వెళుతున్న అని సమాధానం చెప్పాడని, వెంటనే పట్టణ ఎస్సై కు సమాచారం ఇవ్వటం తో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని, విషయం తెలుసుకొని వ్యానుని, వ్యాను డ్రైవర్ని పోలీస్ స్టేషన్కు తరలించి, వ్యాన్ మీద, వ్యాను డ్రైవర్ మీద కేసు నమోదు చేశారు.

## రాకాసి తండా వరద బాధితులకు అన్నదానం చేసి
# మానవత్వం చాటుకున్న దంపతులు

- పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయం ధర్మకర్త మడి కంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ దంపతులు







**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 11–** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రహం తో ఉప్పంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి కొంతమంది ప్రజలను ఆదుకున్నారు, రాకాసి తండా ప్రజలకు బుధవారం పిండిప్రోలు వీర కాశీపట్నం గ్రామానికి చెందిన శివాలయం ధర్మకర్త మడి కంటి వీరభద్ర స్వామి మడి క మడి కంటి సుగుణమ్మ దంపతులు వీర కాశీపట్నం శివాలయం గురుస్వామి మడికంటి శంకర్ స్వామి నాగమణి దంపతులు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో నాలుగు వందల మందికి అన్నం తయారుచేసి ,నీళ్ల బాటిల్లు ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది, అందుకు స్పందించిన రాకాసి తండా ప్రాంత ప్రజలు పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయం ధర్మకర్త మడికంటి వీరభద్ర స్వామి మడి కంటి సుగుణమ్మ వీర కాశీపట్నం శివాలయం గురు స్వామి మణికంఠ శంకర్ మడికంటి నాగమణి కి కృతజ్ఞతలు తెలిపినారు, గత పది రోజులుగా ఇబ్బంది పడుతున్న అక్కడివారికి పిండిప్రోలు గ్రామానికి చెందిన శివాలయం ధర్మకర్త మడి కంటి వీరభద్ర స్వామి మడి కంటి సుగుణమ్మ దంపతులు వీర కాశీపట్నం శివాలయం గురు స్వామి మడి కంటి శంకర్ నాగమణి దంపతులు నాలుగు వందల మందికి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి అనూష, జూనియర్ అసిస్టెంట్ షేక్ అజీజ్ రామనబోయిన రవి పిట్టల పాపారావు పంజా సైదులు మెట్టు శ్రీను రామిండ్ల సుందరయ్య చామకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- అన్నీ దానాల్లో కల్లా అన్నదానం మిన్న
- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**పాల్వంచ సెప్టెంబర్ 11నవభూమి ప్రతినిధి:** ఆదిదేవుడు విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వుండాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో విద్యార్థుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉత్సవ మండపం లో అన్నదానం చేసారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల మాట్లాడుతూ అన్నీ దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నిర్వాహకులు తోట కృష్ణారెడ్డి, ఇమ్మడి బత్తిన సతీష్, పాంటీని నరేష్, వీసం కృష్ణ, చల్లా జనార్దన్, సత్యవతి, పరిమి రామ్, కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ కోటా బాబురావును సన్మానించిన మిత్రులు

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 11:** మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన కోటా బాబురావును గ్రామంలోని ఆయన మిత్రులు బుధవారం ఘనంగా సన్మానించారు. 2009 సబ్ ఇన్స్పెక్టర్ నియమాకాలలో ఉద్యోగం పొంది,డ్యూటీలో నైపుణ్యం,అధికారుల మన్ననలనుఅందుకుంటూ అతి తక్కువ కాలంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొందడం మిత్రులుగా తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. సీఐగా గూడూరులో నిజాయితిగా పనిచేస్తూ బాబురావు తన సొంత గ్రామాన్ని మరచి పోకుండా తనవంతు సహాయ, సహకారాలు అందిస్తూ గ్రామస్తుల అభినందనలు పొందుతున్నారన్నారు. దిగ్విజయంగా నేటికీ 15 సంవత్సరాల బాబురావు పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా భీమవరం గ్రామంలో మిత్ర బృందం సన్మానించారు.



# మున్నేరు వరద భాదితులకు నోట్ బుక్స్, వంట సరుకుల వితరణ



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 11:** కార్పొరేటర్ తోటరామారావు ఆధ్వర్యంలో మున్నేరు వరద భాదితులకు నోట్ బుక్స్, మరియు వంట సరుకులు బుధవారం పంపిణీ చేశారు. శేషగిరి శర్మ ఫౌండర్ ట్రస్టీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర డీస్థానం ఎఫ్వా స్ రోడ్ ఖమ్మం, లక్ష్మికుమారి సాయి తేజస్వి, శ్రీ వెంకటేశ్వర సేవ సమితి తరఫున, బొక్కల కొట్టు, వెంకటేశ్వర నగర్, నందు వరద భాదితులకు నోట్ బుక్స్, మరియు వంట సరుకులు వితరణ చేశారు.

# నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో రామన్నపేట, దానవాయిగూడెంలో వరద సహాయక కిట్ల పంపిణీ




**ఖమ్మంనగరం, నవభూమి, సెప్టెంబర్ 11:** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ముంపు ప్రాంతాల బాధితులను ఆదుకోవడం కోసం తమ వంతుగా నవ లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా రామన్నపేట, దానవాయిగూడెంలో వరద సహాయక కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఇట్టి కిట్లలో 2 దుప్పట్లు, 2 తువ్వాలు, 2 మూతలతో కూడిన వంట పాత్రలు, 2 పెద్ద స్టీల్ స్పూన్లు, 2 డిన్నర్ ప్లేట్లు ఉన్నాయి. ఇట్టివి 500 కిట్లు రామన్నపేట, 500 కిట్లు దానవాయిగూడెం ముంపు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, నావా సంస్థ ప్రతినిధులు ఎంజీఎం. ప్రసాద్, రామారావు, ఖాదరేంద్ర బావు, పార్థసారథి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం నవభూమి సెప్టెంబర్ 11:** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఇన్స్‌పెక్టర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు.

# బొల్లోరిగూడెం శివాజీ యూత్ వినాయక మండపంలో అన్నదానం

■ పాల్గొన్న సుమారు వెయ్యి మంది భక్తులు





**పాల్వంచ సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని బొల్లోరిగూడెంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద బుధవారం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ ప్రాంతానికి సంబందించిన యువకులంత కలిసి మొదటి సారి గా బొల్లోరిగూడెం లో వినాయక చవితి ఉత్చవాలు జరుపుకుంటున్నారు. చవితి పండుగ ఉత్సవాలు కనుమరుగు కాకుండా ఉండేందుకు యువత చేస్తున్న కృషికి వారి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు ఇరుగు పొరుగు వారు అందిస్తున్న సహాయ సహకారాలతో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ గణేశుడికి ఓ ప్రత్యేకత ఉంది అదేమిటంటే పట్టణం లోని పలు ప్రాంతాలలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు చాలా వరకు ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసినవే అయితే ఈ మండపం లో కొలు తీరిన విగ్నేశ్వరుడు మాత్రం పూర్తిగా మట్టితో తయారు చేసిందే. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగవద్దన్న ఉద్దేశ్యం తో శివాజీ యూత్ యువకులు వరంగల్ నుండి మట్టి తో రూపొందించిన వినాయక విగ్రహాన్ని పాల్వంచ కు తరలించారు. ఈ నెల ఏడవ తేదీ నుండి ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్చవాలు నాటి నుండి ఆనంద్ అయ్యగారి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం మంచి రోజు కావటం తో పెద్దల సూచనల మేరకు, పట్టణానికి చెందిన పలువురు దాతల సహకారం తో శివాజీ యూత్ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో సుమారు ఒక వేయ్యి కి పైగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని



స్వీకరించారు. ఈ నెల 15 న స్వామి వారి మండపం వద్ద వేలం పాట నిర్వహించను న్నట్లు నిరవ్వాహకులు తెలిపారు. వేలం పాటలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామి వారి లడ్డు, పట్టు వస్త్రం, హుండీ వేలం పాట ద్వారా పొందవచ్చన్నారు. మొదటి సారి తాము ఈ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నందు వల్ల పట్టణ, బొల్లోరిగూడెం ప్రాంత ప్రముఖులు వేలం పాటలో పాల్గొని తమకు మరింత చేయూత నందించాలని శివాజీ యూత్ నిర్వాహకులు ఋషిక్, మువ్వా హేమ శంకర్, నితిన్ రెడ్డి, పూర్ణ, కౌశిక్, పవన్, నేమిత్, బాదల్, దుర్గ లు కోరారు. వినాయకుని మండపంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పిరమిడ్ నిర్వాహకులు సూరంపల్లి హనుమంతరావు, మువ్వా అపర్ణల ఆధ్వర్యంలో పిరమిడ్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని, తమ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు కొప్పురపు సత్యనారాయణ, అనసూయ, కొప్పురపు రాము, ఎం టూ సూపర్ మార్కెట్ యజమాని సతీష్,ఉమా, హసీమ ఫాన్సీ యజమాని షేక్ కబీర్, నాగేశ్వరావు, అల్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ పొన్నూరి స్వరూప్, శ్రీదేవి, యు నరసింహారావు, పసుమర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని యువతను అశ్విరధించారు.

# అశ్వాపురం వ్యాపారస్తులతో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వినాయకుడి సన్నిధిలో అన్న ప్రసాద కార్యక్రమం

■ పంచమ రాత్రోత్సవంలో భాగంగా వినాయకుడు నిమజ్జనం

**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వాపురం వ్యాపారస్తులచే నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ విజయ విఘ్నేశ్వర 25వ పంచమ రత్రోత్సవాలును ఘనంగా నిర్వహించారు. వ్యాపార వర్గాల సహకారం తో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయక ఉత్వవాలు లో భాగంగా 25వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ వినాయక ఉత్సవాలు ను ఘనంగా నిర్వహించారు. బుధవారం 5వ రోజు అశ్వాపురం ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుడి సన్నిధిలో పూజా కార్యక్రమం నిర్వహించి వ్యాపారస్తులచే సుమారు 2000 వేల మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న, అన్నం పరబ్రహ్మ స్వరూపం,విఙ్ఞాలకు ఆధిపతి అయిన విగ్నేశ్వరుడు మండల ప్రజలందరికి సర్వ శుభాలు కలుగ చేయాలనీ కోరుకున్నారు. మూడు గంటలకు వినాయకుడు ఊరేగింపు అంగరంగ వైభవంగా మహిళలు కోలాటాలతో భక్తిశ్రద్ధలతో గణ నాథుడిని ఊరేగింపుగా అశ్వాపురం పురవీధుల్లో మేళతాళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భద్రాచలంలో ఉన్న గోదావరి నదిలో వరసిద్ధి వినాయకుడిని పూజలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే టి గ్రూప్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు, ఎస్ కే టిడైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు, మాజీ యం పి టి సి కందుల దుర్గ భవాని – కృష్ణార్జున రావు దంపతులు, కొండలరావు, రాము, వెంకటరమణ, రాయల భాస్కర రావు, సత్తిబాబు,స్వరాజ్ రావు, మౌళి, సందీప్, దోసపాటి చింటూ, ఓరుగంటి రమేష్ బాబు, వ్యాపారస్తులు, వినాయక కమిటీ సభ్యులు, హమాలి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









## వరదలను కేంద్రం జాతీయ విపత్తుగా గుర్తించాలని నేడు కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా



**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో సంభవించిన వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించాలని, నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని, పెరిగిన నిత్యావసరాలు, ఇంధన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10-30గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించ నున్నారు. ఇందులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు.

## 19 నుంచి బాల బాలికలకు క్రీడా పోటీలు



**టేకులపల్లి సెప్టెంబరు 11 నవభూమి ప్రతినిధి :** ఈనెల 19, 20 తేదీల్లో బాలబాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు టేకులపల్లి విద్యాశాఖ అధికారి ఠాగూర్ రామ్ సింగ్ తెలిపారు. బుధవారం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో భాగంగా 19న బాలురకు, 20న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో ప్రతి కనబరిచిన బాల బాలికలను కొత్తగూడెంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జగన్, రవి, రంగారావు, రామ్ సింగ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, శేఖర్, మోతిలాల్, మదన్, మంజీలాల్, మదన్, సీతాదేవి, నాగలక్ష్మి, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి కలెక్టర్ స్వాగతం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు,రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పంట, పశు సంపద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు, కల్నల్ కెపి సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్ కె కుష్వాహ, టీ. నియలకన్నన్, డాక్టర్ శశివర్ధన్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జియలజీ సురేంద్రమోహన్‌లి తదితరులకు రోడ్లు ,భవనాల అతిథి గృహంలో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర రావు, తొర్రూరు ఆర్డిఓ నరసింహారావు, మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులు, ఉన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో
# నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి

- సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీనదినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద వారోత్సవాలని అయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో అయ మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లింలను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని, సెప్టెంబర్ 11 సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేదం, వెట్టి చాకిరి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో పునరుద్ధరణ,
# అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలి

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో ఎంపీ భేటీ





**ఖమ్మం, నవభూమి బ్యూరో,సెప్టెంబర్ 11:** ఇటీవల పాలేరు, ఆకేరు, మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో ఎంపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ భూములకు కూడా నష్ట%శీ% వాటిల్లిందని, దీనిపై సర్వే చేసి, గణా%శీ%కాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తన వంతుగా కేంద్ర%శీ% నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రియ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. కొత్త రైల్వ్ లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఆనతరం మున్నేరు వరద భాదితుల సహాయార్థం రామంతపూర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మన్, ఎంపీ రాంసహాయం రఘురామరెడ్డి గారి ఆధ్వర్యంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా విరాళంగా అందజేసిన చెక్కును కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు, వంట సామాగ్రి, దుప్పట్ల పంపిణీ



**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** నవలిమిటెడ్ ,పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా బుధవారం ఖమ్మం వరద బాధితులకు వంట సామాగ్రి , దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నవ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్ ) రేర్ అడ్మిరల్ లింగం వెంకట శరత్ బాబు వంట సామాగ్రి వాహనములను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం పట్టణం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని వారికి నవ లిమిటెడ్ యాజమాన్యం తనవంతుగా సహాయం చేయడానికి వంట సామాగ్రి, దుప్పట్లు 1000 కుటుంబాలకు ఖమ్మం పట్టణంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ ఎం.జీ.ఎం ప్రసాద్ , వై .వి. శ్రీనివాస్, ఎన్. సురేష్ చంద్ర, ఎం.రత్న కిషోర్, బి.రామారావు, ఆర్.పి. కిరణ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.శంకరయ్య, శ్రీకాంత్, ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ, చీఫ్ లైసెన్ ఆఫీసర్ వి.ఖాదరేంద్రబాబు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# పాషా దీక్షకు టిఎస్ టిటిఎఫ్ సంపూర్ణ మద్దతు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 11 నవభూమి:** ఆళ్లపల్లి మండలంలో ఓల్డ్ పెన్షన్స్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం 108 రోజుల పాటు ఫలహారదీక్ష చేస్తున్న ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. మహమూద్ పాషకు టీఎస్ టిటిఎఫ్ సంపూర్ణ మద్దతును తెలిపారు. టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపిపిఎస్ బొడ్డైకుంట ఎల్ఎఫ్ఎల్ హెచ్.యం లావుడ్యా రాందాస్ నాయక్, ఎంపిపియస్ పాతూరు హెచ్.యం.అశోక్ ఫలహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేశారని పాష తెలిపారు. దీక్ష పూర్తయ్యే వరకు పాషా కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు

# కళాశాలలో హాజరు శాతం పెంచాలి



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 11:** కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి హెచ్ మధార్ అధ్యాపకులకు సూచించారు. గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి కళాశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించి ప్రభుత్వ కళాశాలల్లో చేరే విధంగా వారిని చైతన్య పరచాలని, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. ఈ సందర్భంగా మధార్ కళాశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ వి రాజకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వరదల నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం

■ **పలు మండలాల్లో జరిగిన నష్టం అంచనా**

**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 11:** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్సన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం కూసుమంచి మండలం భగత్ వీడు, ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, తనకంపాడు, కస్నా తాండ, తిరుమలాయపాలెం మండలం రాకాశితండా గ్రామాల్లో, రెండో బృందం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, భద్రు తాండ, పాలేరు, ఎర్రగడ్డ తాండ గ్రామాల్లో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. గ్రామాల్లో ఇసుక మేటలు, మట్టి తో నిండిన పొలాలు, కొట్టుకుపోయిన వంతెనలు, రోడ్లు, దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పొలాల్లో జరిగిన నష్టం, తిరిగి సేద్య యోగ్యంగా పొలాన్ని తయారుచేయుటకు అగు ఖర్చును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ (విపత్తు నిర్వహణ) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ లు పర్యటించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందం పర్యటన సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను చూపిస్తూ, భారీ వర్షాలు, వరదలు సృష్టించిన విలయాన్ని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



















## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఆర్టిజన్ కార్మికుల సమస్యలకు పరిష్కారం

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ సెప్టెంబర్ 11నవభూమి ప్రతినిధి:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పరిష్కారమవుతాయని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా 197 మంది ఆర్టిజన్ కార్మికులను, కేటీపీఎస్ లోని 13 మంది కార్మికులను బదిలీ చేయడం జరిగిందని, వారంతా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ, తెలంగాణా విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్ 82 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను శాలువా, బొకేలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాం లోనే ఎన్నో విద్యుత్ కర్మాగారాలు ఏర్పాటై, వేలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు సమకూరాయన్నారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్82 జెన్కో రాష్ట్ర కార్యదర్శి ఆవుల కృష్ణారెడ్డి, జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి హనుమంతరావు, వెంపటి అనిల్, మహేశ్వరం శ్రీనివాసరావు, పోల్కంపల్లి సాంబశివరావు, సయ్యద్ జిలాని, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో అన్నదానికి నగదు, బియ్యం వితరణ



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 11:** మండల కేంద్రమైన గార్లతో పాటు మండలం పరిధిలోని పలు గ్రామాల్లో ప్రతిష్టించిన గణేష్ మండపాల్లో పేదలకు అన్నదానానికై గార్ల కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు హాతిరాం నాయక్ 81 వేల రూపాయల నగదు, ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు. తొలుత గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఒక్కొక్క మండపానికి మూడు వేల రూపాయల నగదు, యాభై కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా హాతిరాం నాయక్ మాట్లాడుతూ పేదలకు పౌష్టిమైన ఒక్క పూటైనా అందించాలనే సంకల్పంతో ఈ వితరణ కార్యక్రమానికి పూనుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సూరపు రెడ్డి వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, గార్ల మాజీ జడ్పీ టీ సి జాటోతు ఝాన్సీ లక్ష్మి, గార్ల మాజీ ఎంపిపి మాలోతు వెంకట్ లాల్, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, సత్య నారాయణ రెడ్డి, శంషాద్ బేగం, బాబు లాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా మతసామరస్యానికి ప్రతీకగా గార్ల కు కొందరు ముస్లిం యువకులు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు హాతిరాం నాయక్ అందించిన వితరణ కార్యక్రమంలో ఎస్ కె యాకుబ్ పాషా, ఎం డి రహీం, ఎం డి షబ్బీర్, మహ్మద్ అఫ్జల్, బాలేషహీద్, ఎం డి జాన్ ఖాన్, ఎం డి సలీం తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్ల పంపిణీ
- మండల అధికారులతో సమీక్ష
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బతుకమ్మ ఘాట్ సందర్శన
- అంగన్ వాడి పోషన్ అభియాన్ కార్యక్రమం

**గుండాల సెప్టెంబర్ 11 నవభూమి:** గుండాల మండల పర్యటనలో భాగంగా గుండాల మండల కేంద్రంలో మండల రెవిన్యూ కార్యాలయంలో గుండాల మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు చెందిన కళ్యాణ్ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను లబ్ది దారులకు బుధవారం అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. గుండాల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాస్పిటల్ ల్లో ఉన్న వసతులను అలాగే హాస్పిటల్లో ఉన్న సిబ్బంది పని తీరుని సమీక్షించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి ఎటు వంటి సదుపాయలు కావాలన్నా ఏమైనా సిబ్బంది కావాలన్నా తాను చూసుకుంటానని, కానీ ప్రజలకు మాత్రం మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్ గాని స్టాఫ్ నర్స్ లు గాని మండల కేంద్రంలోనే అందుబాటులోనే ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న తరుణంలో ఆశ వర్కర్లను అప్రమత్తం చేస్తూ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలను ఆరోగ్యం కాపాడేలా చర్యలు చెప్పటాలని వైద్య సిబందికి తెలియజేయండం జరిగింది. గుండాల మండలంలో బతుకమ్మ వేడుకలు జరుగు స్థలాన్ని పర్యవేక్షించి మహిళల సౌకర్యార్థం బతుకమ్మ నిమర్జనం చేసుకొనుటకు వీలుగా ఘాటు నిర్మించాలని ఆ స్థలాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి బతుకమ్మ ఘాటు నిర్మాణం చేపిస్తా అని హామీ ఇచ్చారు.

ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు పోషక ఆహరం ఎలా ఇవ్వాలి ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో ప్రతీ ఒక్కరికి తెలియజేసే బాధ్యత మీపై ఉందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి ఈ కార్యక్రమం మీ ద్వారానే వెళ్లాలని అంగన్వాడీ టీచర్స్ ని కోరడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలే దేవుళ్లుగా బావిస్తూ ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకం అర్హులయినా ప్రతీ ఒక్కరికి అందజేసే బాధ్యత నాది అని ఎలాంటి కష్టం ఒచ్చిన ఎలాంటి పథకం మీకు అందకపోయినా అర్హులయితే అందించే బాధ్యత నేను తీసుకుంటా అని నేరుగా నన్ను కలవండి అని ప్రజలకు తెలియజేస్తూ ప్రజల కోసం ఇన్ని పథకాలను అందిస్తూ రాష్ట్రానికి అభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి కాబినెట్ మంత్రులకు ధన్యవాధాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్ని మండల శాఖల అధికారులు, తహాశీల్దార్, ఎంపిడిఓ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# చదువుకి పేదరికం అడ్డుకారాదు

- సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ కోనేరు పూర్ణచంద్రరావు

**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ లో నివాసం ఉంటున్న కొర్లపాటి శైలజ కూలి పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తపనతో చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భర్త లేకపోయినా తను పూర్తి బాధ్యత తీసుకుని చదివిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నారు. రెండవ కుమార్తె పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా మూడవ సంవత్సరం చదువుతుంది. ప్రస్తుతం బస్ చార్జీలు, చదువుకోడానికి బుక్స్ మెటీరియల్ కి సంబంధించి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సీనియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు దృష్టికి రాగా వారు బుధవారం స్వయంగా బాబు క్యాంపు లోని కొర్లపాటి శైలజ వారి నివాసానికి వెళ్లి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ ఆ విద్యార్థుల యొక్క ఉన్నత చదువులకై ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి భరోసా



కల్పించిన సీనియర్ లయన్ మెంబర్స్ కోనేరు పూర్ణచందర్రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా కోనేరు ట్రస్టు ద్వారా, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్, జోన్ చైర్పర్సన్ మన్నెం జోహార్ రెడ్డి, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు ఉపాధ్యాయులు బాలు పాల్గొన్నారు

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ సుజాత









**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** వినాయకచవితి వేడుకల సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రం చవిటిగూడెంలో గొల్లగూడెంలో అయ్యగారు బజారులో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బ్రహ్మయ్య చేతులమీదుగా కమిటీ సభ్యులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా గొల్లగూడెం గ్రామం చింతల బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు, వలబోజు మురళీకృష్ణ, తాడబోయిన వెంకటేశ్వర్లు, బొబ్బాల నాగేశ్వరావు, యువజన నాయకులు మల్లెం కరణ్ కుమార్, భూక్యా సాయికిరణ్, కమిటీ సభ్యులు ముత్తబోయిన చందరరావు, కోటేశ్వరరావు, మల్లెం మురళి, వినోద్ గొల్లగూడెం కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, గొల్లగూడెం గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# చిట్యాలపల్లిలో పోషణ మాసం కార్యక్రమం

**చొప్పదండి, సెప్టెంబర్ 11 (నవభూమి):** చొప్పదండి మండలం చిట్యాల పల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత,పూర్వ ప్రాథమిక విద్య,కిచెన్ గార్డెన్, ఆరోగ్య మహిళ ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎ సి డి పి ఓ నర్సింగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సారిక, డాక్టర్ శ్రీకాంత్, ఏ ఎన్ ఎం సుజాత, అంగన్వాడీ టీచర్ గీతారాణి పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

## ■ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్




**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 11:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు కు గురైన వరద బాధిత కుటుంబాలకు సహాయక చర్యలు, ఆర్థిక సహాయం చేయడం లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆరోపించారు. గార్ల సిఐటియు కార్యాలయంలో ఆకుల రాజు అధ్యక్షతన బుధవారం జరిగిన సిఐటియు జిల్లా సమీక్ష సమావేశం లో భాస్కర్ మాట్లాడుతూ పది రోజుల పాటు వరద లతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలను అతలాకుతలం చేసిందని, ఇండ్లు,ఆస్తులు,కొంత మంది ప్రాణాలు సైతం కోల్పోయి ప్రజలు ఆర్తనాదాలు చేస్తున్న కేంద్రం పట్టించుకోలేదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో వరదలకు 5 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని వరదలను జాతీయ విపత్తు గా ప్రకటించి 5 వేల కోట్ల రూపాయలను కేంద్రం సహాయం గా అందించాలని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు స్పెషల్ గ్రాంట్ క్రింద అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వయనాడ్ బాధితులకు యాభై వేలు,త్రిపుర లో యాభై వేలు రూపాయలు సిఐటియు అధ్వర్యంలో అందజేశామని తెలిపారు.ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో వరద బాధితులకు సిఐటియు అండగా ఉంటుందని,అయా రాష్ట్రాలలో సిఐటియు కమిటీ లు వరద బాధితులకు అండగా ఉండేందుకు కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ముంపునకు గురైన భాధితులకు సహయంగా సిఐటియు రాష్ట్ర కమిటీ నుండి జిల్లా కమిటీ కి యాభై వేల రూపాయలను అందించారు.ఈ సమావేశంలో కె వి పి ఎస్ రాష్ట్ర నాయకుడు సాధుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ రమా, కాసు మాధవి,జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్,జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి,కుమ్మరి కుంట్ల నాగన్న,దుండి వీరన్న,పి.మల్లయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం (క్రైం ) నవభూమి, సెప్టెంబర్ 11:** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకుని నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఇన్స్‌పెక్టర్ రమేష్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## ■ రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ





**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అటవీ శాఖ కార్యాలయం నుండి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లిన అటవీ శాఖ అధికారులు సిబ్బంది. అశ్వాపురం రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు జగదాంబ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ, సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ రమేష్ మాట్లాడుతూ ముందుగా అడవిని కాపాడుతు అమరులైన అటవీ ఉద్యోగులకు నివాళు లర్పించి వారి సేవలను కొనియాడారు. అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగా నిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు మొక్కలు పెంపకం నాటి ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం రేంజర్ రమేష్, డిఆర్ఓలు, ఎఫ్ బి ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానాలు





**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 11:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఏనుకూరులో దాసుల కాలనీ రామాలయంలో నవరాత్రులు భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద ఎస్ ఐ బాదావత్ రవి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక బొడ్రాయి సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాని కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామంలో గల రామాలయం నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఐదో రోజు కావడంతో గణేష్ విగ్రహాన్ని గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మేడ ధర్మారావు, ఇల్లూరి ఆదినారాయణ, ఆళ్ల సుబ్బారావు, కట్ట నాగేశ్వరరావు, యండ్రాతి లక్ష్మీ నరసయ్య, బూదూరి శేషయ్య, శంకర్, నరేష్, పల్లం వెంకటేశ్వర్లు, అభిమల్ల నాగేశ్వరరావు, బేతుమల్ల నరసింహారావు, ఆది నరసింహారావు, మాదినేని నరసింహారావు, పొట్ట నరేష్, కొమ్మినేని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 11:** మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరు అయిన ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఐదువందల రూపాయల చెక్కులను ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అందించారు. ఎర్రుపాలెం, తక్కళ్ళపాడు,రేమిడిచర్ల, పెగళ్ళ పాడు,మీనవోలు, జమలాపురం,మామునూరు,చొప్పకట్లపాలెం, బుచ్చిరెడ్డిపాలెం, భీమవరం,ఇనగాలి గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప రెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహరావు,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీబాషా,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మధిర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ,అనుమోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు,వేమిరెడ్డి అనురాధ,షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు,సగ్గుర్తి వెంకట నారాయణ, పురుషోత్తమ రాజు, నన్నపనేని రామారావు, సగ్గుర్తి ముత్యాల రావు, వెంకటరామిరెడ్డి,సరోజిని తదితర నాయకులు పాల్గొన్నారు.

## మల్లెల మడుగు, గొల్లగూడెం గ్రామాల

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ అభియాన్

■ ముఖ్య అతిథిగా బూర్గంపహడ్ ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రమీల



**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయతీ పరిధి లోని అంగన్వాడీ కేంద్రాలలోని ముగ్గురు గర్భిణీలకు ఒకరికి శ్రీమంతాలు అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గొల్లగూడెం గ్రామం చంద్రబాబు నగర్ లో అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా సీడీపీఓ ప్రమీల హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకివాలని అన్నారు. కిషోర బాలికలకు అనిమియా వ్యాధి గురించి అవగాహనా కల్పించారు. ఆకు కూరలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్ వంటి ఆహార పద్దర్థాలు తీసుకోమన్నారు. అనంతరం కేంద్ర%శీ% లో ఏర్పాటు





చేసిన పోషకార ఎక్సబిషన్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ రేవతి, సూపెర్వైసోర్ ధనలక్ష్మి, సక్కుబాయ్, సావిత్రి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, నాగమణి, సాహితి, విజయలక్ష్మి మంగతాయారు జ్యోతి కళావతి రావమ్మా, దీప్తి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ విద్యార్థులకు శాశ్వత వసతి

■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

**కొత్తగూడెం (భద్రాచలం ) సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పీఎంహెచ్ వసతి గృహ విద్యార్థులకు, నర్సింగ్ విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని పీఎంహెచ్ హాస్టల్ ను ఆయన సందర్శించి హాస్టల్లోని పరిసరాలు డార్మెటరీ డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై ఉందని పిల్లలు సెల్ ఫోన్లు గాని ఇతర మాదకద్రవ్యాలు గానీ వాడకుండా చూడాలని, త్వరలో పిఎం హెచ్ హాస్టల్ శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని అందుకు అనువైన స్థలం గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలోని నర్సింగ్ కాలేజీనీ సందర్శించి కాలేజీలోని పరిసరాలు డార్మెటరీ వంటశాల టాయిలెట్లు బాత్రూంలు తనిఖీ చేశారు. 40 మంది శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని



అన్నారు. విద్యార్థినిలను ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తీసుకురావడానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్లు పిఓ దృష్టికి తీసుకొని రాగా మరమ్మత్తు లో ఉన్న అంబులెన్స్ వెంటనే మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అలాగే కాలేజీలో కరెంట్ సమస్య, లీకేజీలు ఏమైనా ఉంటే రిపేర్ చేయిస్తామన్నారు. కాలేజీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు.

# ఆర్బిఐ90 క్విజ్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన

**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలమేరకు డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ లో విద్యార్థులకు అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు %ష్ట్రజూం://షషష.తీఎఱ90నబఱఅఓ.ఱఅ% వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్లు వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి



రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, క్విజ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని ఈ అద్భుత అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా నిరతితో ముందుకెళ్తున్న భాగం ఫౌండేషన్



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 11:** సేవా కార్యక్రమాలలో పలువురికి ఆదర్శంగా నిలుస్తూ భాగం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆదరణ వృద్ధాశ్రమానికి భాగం రాకేష్ ,రాధాకృష్ణ ల చేతుల మీదుగా ఫ్యాన్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. గతంలోనూ ఆదరణ వృద్ధాశ్రమ షెడ్ల నిర్మాణానికి సహకరించారు. ఇక్కడ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా విపత్కర పరిస్థితులలోను నిర్విరామంగా బాధితులకు సేవలందించారు. చదువులో ప్రతిభా కలిగిన విద్యార్థులను ఫౌండేషన్ తరపున ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రవి వొడ్డెబోయిన ఉపేంద్ర పాల్గొన్నారు

## గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లకు ఎస్సీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి




**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 11:** 2024 -2025 విద్యా సంవత్సరం నకు గాను ఖమ్మం జిల్లాలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా వున్న ఎస్సీ విద్యార్థుల సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని టీజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్, ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు తెలిపారు.స్పాట్ అడ్మిషన్స్ ద్వారా 12-09-2024 గురువారంన ఖమ్మం అంబేద్కర్ కాలేజీలో భర్తీ చేయనున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన ఎస్ సి విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశమన్నారు.అకారణంగా తొలగింపబడిన సిబ్బందిని పేరెంట్స్ కమిటీలు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఆందోళనలతో పునరాలోచన చేసి ప్రభుత్వం తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవడం పట్ల తెలంగాన గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు.గత మూడు నెలల నుండి గురుకులాల్లో పేరుకు పోయిన పెండిగు బిల్లులు,మెస్,కాస్మెటిక్స్ చార్జీలు పెంచి పిల్లలకు పౌష్టికాహారం,నాణ్యమైన విద్య,వైద్యం శుభ్రమైన పరిసరాలు మౌలిక వసతులు కల్పిస్తూ న్యాయం చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు.ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు,ప్రదాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు,ఉపాధ్యక్షులు ముత్యాలరాజు,మధిర మండల ప్రధాన కార్యదర్శి దర్శి కిరణ్ లుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**చొప్పదండి,సెప్టెంబర్11 (నవభూమి):** చొప్పదండి మండలంలో బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. చాకుంట గ్రామానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది రాజేందర్ తండ్రి బాలయ్య, ఆర్నకొండ గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న తండ్రి మల్లయ్య చనిపోగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కాట్నపల్లి, కొలిమికుంట, చొప్పదండి లో చనిపోయిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# వరద బాధితుల సహాయాన్ని లక్షకు పెంచాలి

- ముంపు ప్రాంతంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించాలి
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్





**ఖమ్మం నవభూమి సెప్టెంబర్ 11:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర ప్రతినిధి బృందం బుధవారం మున్నేరు వరద బాధిత ప్రాంతాలలో పర్యటించి బాధితులతో ఓదార్పు చేశారు ఈ ప్రతినిధి బృందం తొలిత మంచి కంటి నగర్ బొక్కలగడ్డ వెంకటేశ్వర్ నగర్ అనంతరం రాజీవ్ స్వగృహ ఏరియాలోని ముంపుగురైన ఇళ్లను దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి సర్వం కోల్పోయిన ముంపు బాధితులతో పలకరిస్తూ వారి బాధలను స్టడీ చేశారు ఈ సందర్భంగా లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రంగయ్య జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రగతిశీల ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్ లు మాట్లాడుతూ వరద ప్రభావాన్ని ముందే అంచనా ఏసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం తొలిత విఫలమైందని వరదలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దీని కారణంగా ఎక్కువ ఆస్తి నష్టం వాటిల్లిందని వారు అన్నారు పేద మధ్యతరగతి ఇండ్లు నీరు పట్టడం కారణంగా రెండు నుంచి ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని వారు తెలియజేశారు లక్షలాది రూపాయలు నష్టపోతే కేవలం 16,500 ఇచ్చి చేతులు దులుపుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు . ఖమ్మం జిల్లాలో వరద కారణంగా 20 వేల ఇళ్లకు పైగా వరదలో చిక్కుకున్నాయని ఇంటికి లక్ష రూపాయల చొప్పున బాధితులకు అందజేయాలని అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున అందించే వారిని ఆదుకోవాలని వారు డిమాండ్. చేశారు ప్రతి సంవత్సరం వరదలతో కోట్లాది రూపాయల ప్రజల ఆస్తి నీళ్ల పాలు అవుతుంటే ముందస్తు ప్రణాళిక ప్రకారం వరద ముప్పు ఖమ్మానికి పట్టకుండా చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు వరద ప్రాంతాల్లో ఉన్న పేదలను ఖాళీ చేయించి వారందరికీ 150 గజాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు వరద కారణంగా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాన్ని 25 లక్షల కూడా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఖమ్మం వరద పై ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని తక్షణమే కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు . ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పుల్లయ్య ఆవుల అశోక్ ఝాన్సీ శోభ మంగతాయి సురేష్ కే శ్రీను భరత్ సత్తార్ ధరణి కృష్ణ వెంకటేష్ లక్ష్మణ్ రవీందర్ శారద జాస్మిన్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# వరద ప్రభావంతో పంట పొలాల్లో ఇసుక మేట

- దెబ్బతిన్న భూములకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- జిల్లాలో 30 శాతం మాత్రమే రుణమాఫీ...
- రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు







**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 11:** ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో జిల్లాలోని అకేరు, మున్నేరు, బుగ్గ వాగు, వైరా, పాలేరు, పగిడేరు వాగులు, యేర్లు సృష్టించిన వరదల బీభత్సానికి ఖమ్మం జిల్లాలో 75 వేల ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి అనేక రకాల పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని కాచిరాజుగూడెం పంచాయతీ పరిధిలోని వాల్యాతండా గ్రామంలో దెబ్బతిన్న పంటలు, మేట వేసిన భూములను నున్నా పరిశీలించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడారు. వర్షం, వరద సృష్టించిన బీభత్సానికి వాగులు పొంగి పొర్లి, చెరువులు అలుగులు పడటంతో వరద తాకిడికి వాగులు, యేర్ల పక్కన ఉన్న మోటార్లు, పైపులు, డ్రిప్పులు వరదలో కొట్టుకుపోయాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వరదలో కొట్టుకుపోయిన వాటిని ప్రభుత్వం అందించాలని కోరారు. పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి, రాళ్లు రప్పలు, మట్టి దిబ్బలతో భూములు పండించేందుకు వీలు లేకుండా పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న భూములకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం, పంటలకు ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను పూర్తిగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ అమలైందని, ఇంకా 70 శాతం రుణమాఫీ అమలు చేయలేదన్నారు. మే నెలలో ఇవ్వాల్సిన రైతు భరోసా సెప్టెంబర్ నెల వచ్చినా ఇప్పటివరకు విడుదల చేయలేదని, రైతు భరోసాను కూడా వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా ఇవ్వక, రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోగా, వ్యవసాయం చేస్తున్న రైతులకు మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు వరద రూపంలో భూములు, పంటలు దెబ్బతినడంతో రైతుల భవిష్యత్తు అగమ్యగోచరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని, రుణమాఫీ అమలు చేయాలని, రైతు భరోసా విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి మంత్రుల, ఎమ్మెల్యేల క్యాంపుకార్యాలయాలు, కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు

# నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మన గుడిలో అలరించిన నృత్య ప్రదర్శనలు

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 11 :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణ శివారు లోగల ప్రసన్న గణపతి (మన గుడి )ప్రాంగణంలో విశ్వశాంతి విద్యార్థులచే మూడు గంటల పాటు నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరింప చేశాయి. బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆలోచింపజేశాయి. భారతీయ ప్రాచీన పండుగలు, వాటి విశిష్టత, మన సంస్కృతి , సాంప్రదాయం గురించి నేటి తరానికి అవగాహన కల్పించే విధంగా ప్రదర్శించిన నృత్య రూపకాలు భక్తులను అలరించాయి. అసభ్యకర ప్రదర్శనలతో పలుచోట్ల గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న వారికి చెంపపెట్టుగా ఈ నృత్య ప్రదర్శనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూచపూడిలో పురుడు పోసుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను అలరింపజేశాయి.తెలంగాణ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు,గణనాథుని విశిష్టతను తెలిపే కళా ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సాంస్కృతిక నృత్యోత్సవంలో విద్యార్థులు ,తల్లిదండ్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు గాదిరెడ్డి రాంబాబు రెడ్డి, ఏకాదశి మూర్తి, ముంద్రు క్రాంతి కుమార్, రవి రాజు, నరేందర్ రెడ్డి తదితరులు విద్యార్థులకు నిత్య శిక్షణ ఇచ్చిన అనూష బహుదూర్, అజయ్, రోహిత్, టోనీ, రమణ మాస్టర్‌లను జ్ఞాపికలతో సత్కరించారు











# ఎన్నికల హామీలు నెరవేర్చని కాంగ్రెస్

■ ఎంపీ రఘునందన్ రావు

**కొత్తగూడెం సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** ఎన్నికల్లో ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా, హైడ్రా అనే భూతం చూపి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేసిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఏద్దేవా చేశారు. బుధవారం కొత్తగూడెం క్లబ్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన హైడ్రా అనేది మంచిదే అయినా ప్రకృతిని ప్రకృతి వనరులని కాపాడడం ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూనే అనుమతులు ఇచ్చిన అధికారులకు అప్పుడు ప్రభుత్వంలో ఉన్నవారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలందరికీ అభివందనలు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో లక్ష 1,18,000 ఓట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి జిల్లాలో కమల వికాసానికి తోడ్పడుతున్న జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంకు జిల్లా బీజేపీ అధ్యక్షులు కే. వి. రంగా కిరణ్ అధ్యక్షత వహించారు. కొత్తగూడెం నుండి కొవ్వూరు లైన్ ఏర్పాటు చేయడానికి వెంటనే సౌత్ సెంట్రల్ జీఎం తో మాట్లాడి ఈ యొక్క ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకుని ఈ సర్వే కార్యక్రమం ఎక్కడి వరకు వచ్చిందని వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని గురించి అప్డేట్ తీసుకొని మీ జిల్లా అధ్యక్షుడికి తెలియజేస్తానని వివరించారు. భద్రాద్రి జిల్లా అంటేనే చైతన్యం ఉన్న జిల్లా అని తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గంలోని 27 వేల ఓట్లు ఇచ్చిన మీకు ప్రతి బూత్ కి 200 సభ్యత్వం చేసి అగ్ర భాగాన నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా రంగా కిరణ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో భారతీయ జనతా పార్టీ అధికారం లేకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి సమస్యలు వచ్చినా కార్యకర్తలు అందరిని కాపాడుకుంటా నని జిల్లాలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తా నని దానికి కార్యకర్తలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుండి భారీ బైక్ ర్యాలీ తో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జై తెలంగాణ జై భారత్ నినాదాలతో కొత్తగూడెం క్లబ్ చేరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఓటర్ నమోదు జిల్లా ప్రభారి శ్రీ వర్ధన్ రెడ్డి, సహ ప్రభారి రాజేష్, జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ తాటిపాము ఐలయ్య, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి, ముసలయ్య, బైరినిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగ చార్యులు, ముసుకు శ్రీనివాసరెడ్డి, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు సభ్యత్వ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.









## కోఠీ మహిళా యూనివర్సిటీకి సాకలి ఐలమ్మ పేరు నామకరణంపై
# హర్షం వ్యక్తం చేసిన రజక విద్యార్థి సంఘం నాయకులు

■ ప్రజా సంఘాలు

■ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు

■ కోఠీ మహిళా యూనివర్సిటీకి సాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రజక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

**వీపనగండ్ల సెప్టెంబర్ 12 నవభూమి–** ఉస్మానియా యూనివర్సిటీ లో రజక విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వానికి వివిధ సంఘాల విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్,మరియు కోడూరి రఘు మాట్లాడుతూ,,, తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా యూనివర్సిటీ కి తెలంగాణా తల్లి వీరనారి తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం సంతోషం గా ఉంది అని



తెలంగాణా ప్రభుత్వం నికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి పాలాభిషేకం చేసారు, గత ప్రభుత్వం పది సంవత్సరాలనుండి ఐలమ్మ ను విస్మరించి అవమానపరిచింది అని అనేక సందర్భాలలో కోటి మహిళా యూనివర్సిటీ కి పేరు పెట్టాలి అని చెప్పిన, చేయలేదని ట్యాంక్ బండ్ మీద ఐలమ్మ స్థూపం ఏర్పాటు చేయాలనీ కోరిన ఏర్పాటు చేయలేదని విమర్శించారు, కోటి యూనివర్సిటీ ఆవరణం లో ఐలమ్మ స్తూపం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమం లో రజక విద్యార్థి సంఘము నాయకులు డాక్టర్ లింగమయ్య, ఎల్చాల వంశీ, గుండ్రవుతుల శ్రీకాంత్, ఆదివాసీ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లు, బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కోర్డినేటర్ బోర్రెల్లి సురేష్ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు శ్రవణ్, ప్రసాద్, వంశీ, రవి తదితరులు ఉన్నారు